

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

**18 వ వసంతంలోకి**


మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 21 మార్చి 2025


## డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన : జిల్లా కలెక్టర్.మను చౌదరి

- మెరుగైన బోధన జరగాలి
- విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- సాధించేందుకు కృషి చేయాలి
- నాలెడ్జ్ పెంచుకోవాలి
- 10 జిపి సాధించాలి
- కష్టపడితేనే ఉన్నత స్థానానికి చేరుకోవచ్చు

మిగతా 4లో



## ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా రక్షణ చర్యలు

✦ జిల్లాలో 200 వాలంటీర్లకు శిక్షణ : ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్




మిగతా 5లో

## పెండింగ్ లో ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమీషనర్. అనురాధ



-2023, 2024, 2025 అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల పై ఆరా

పదవ తరగతి పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి

ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సమస్యను పరిష్కరించాలి

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలి

లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

మిగతా 8లో

## కేంద్ర హోం మంత్రి అమిత్ షాని కలిసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి



మిగతా 8లో

## కంది ఆర్టీవో ఆఫీసులో అవినీతి రాజ్యం – ఫైల్కు రేటు ఫిక్స్!





మిగతా 8లో

## నేడు కొండాపూర్ గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



రామాయంపేట మేజర్ న్యూస్: రెడ్ క్రాస్ సొసైటీ, రాష్ట్ర కార్యదర్శి, సీఈవో ప్రొఫెసర్ ఏ. శ్రీరాములు ఆదేశాను సారం తూప్రాన్ లోని వి. ఎస్. టి.ఇండస్ట్రీస్ సహాయ సహకారంతో ఈనెల 21.03.2025 న "కొండాపూర్" విలేజ్ లో ని గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు, జిల్లా శాఖ చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి. జి. శ్రీనివాస శర్మ తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుండీ మధ్యాహ్నం 2గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. ఉచితం గా మెడిసిన్స్ కూడ ఇవ్వడం జరుగుతుందనీ, పేషెంట్ లకు తోచిన విధముగా తమ సంస్థ సభ్యులు సేవలు అందించడం జరుగుతుందన్నారు. కొండాపూర్ గ్రామంలో జరిగే ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో అవసరం ఉన్న వ్యక్తులు పాల్గొని, డాక్టర్ల చేత పరీక్షలు చేయించుకొని, ఉచితంగా ఇచ్చే మందులను తీసుకెళ్లాలని వారు కోరారు. అవసరం ఉన్న వారికి ఆపరేషన్లు కూడా ఉచితంగానే చేయబడుతుందని తెలిపారు.. వైద్య శిబిరం సందర్భంగా గురు వారం నాడు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు కొండాపూర్ కు చేరుకొని గ్రామపంచాయతీ ఆవరణలో కరపత్రాలు విడుదల చేశారు. వైద్య శిబిరంలో పాల్గొనాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు దేమే యాదగిరి, దామోదర్ రావు, సతీష్ తో పాటు ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా పరీక్ష అట్టల పంపిణీ

### TGRSA ఉప తాసిల్దార్ మర్రి ప్రదీప్



కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండలంలో కస్తూర్బా బాలికల పాఠశాలలో SSC విద్యార్థులకు TGRSA సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మర్రి ప్రదీప్ ఆధ్వర్యంలో పరీక్ష ఆటలు& జామెంట్రీ బాక్స్... ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి విద్యార్థులకు ఉచితంగా ఆట వస్తువులు పరీక్ష అట్టలు చదువులకు కావాల్సిన నోట్ బుక్ లను కూడా ప్రతి సంవత్సరం విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్ పాఠశాల హెడ్మాస్టర్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలతో అనర్థాలు – పెళ్లివయస్సు వచ్చేవరకు పిల్లలకు పెళ్లిళ్లు చేయొద్దు

### : నర్సాపూర్ సిడిపిఓ హేమా భార్గవి



కౌడిపల్లి మేజర్ న్యూస్: బాల్యవివాహాలతో అనర్థాలు జరుగుతాయని పెళ్లీడు వచ్చిన తర్వాత పెళ్లిళ్లు చేయాలని నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ హేమ భార్గవి తెలిపారు. బుధవారం రాత్రి కౌడిపల్లి మండలం తునికి నల్ల పోచమ్మ దేవి జాతర లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, మహిళా శిశు ఆరోగ్యం తదితర అంశాలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా హేమ భార్గవి మాట్లాడుతూ పెళ్లివయస్సు వచ్చేవరకు పిల్లలకు పెళ్లిళ్లు చేయొద్దు అన్నారు. ఆరోగ్యం పట్ల మహిళలు పిల్లలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పంపిణీ చేసే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. సమస్యలు ఉంటే హెల్ప్ లైన్, పోలీసులకు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు లక్ష్మీ, సంతోష, వైసిపిఎస్ చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధులు గంగాధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు స్కూల్ బ్యాగుల పంపిణీ



రామాయపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండలంలోని 22 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ఒకటవ తరగతికి విద్యార్థిని విద్యార్థులకు 232 స్కూల్ బ్యాగ్స్ ను గురువారం నిజాంపేట మండల విద్యాధికారి సాంగాని యాదగిరి,చేతుల మీదుగా వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఇంచార్జి హెచ్ఎం మహేందర్, శ్రీనివాస చారి, సాగరిక, సి ఆర్ పి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ లో దళితులకు కోత – డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



గజ్వేల్ మేజర్ న్యూస్ : గత సంవత్సరం కంటె దళితుల బడ్జెట్ లో 6,512 కోట్ల తగ్గించి అన్యాయం చేశారని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. గత బడ్జెట్ లో ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి కి 2024-25 బడ్జెట్ లో33,127 వేల కోట్ల ను కేటాయించగా ఈ ఏడాది కేవలం 26,615 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. బడ్జెట్ ఉప న్యాసంలో ఆర్థిక శాఖ మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ను నిర్లక్ష్యం చెసిందని చెపుతు 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధులను 13,617 ఖర్చు చేయనందున ఇ బకాయిలను కలిపి నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటించారన్నారు. అన్ని కలిపి ప్రస్తుత బడ్జెట్ లో ఎస్సీ లకు 40,232 వేల కోట్లను కేటాయించారన్నారు. 2024-25 బడ్జెట్ లో ఎస్సీ లకు కేటాయించిన 33,127 కోట్ల బడ్జెట్ లో కేవలం 9,824 వేల కోట్ల ను మాత్రమే ఖర్చు చేశారని ఇంకా 23,303 కోట్ల ను ఖర్చుచేయకుండా మిగిలిన బకాయిలను ఎందుకు క్యారీ పార్వడ్ చేయలేదని ప్రశ్నించారు. బడ్జెట్ ఉపన్యాసం లో చేవెళ్ళ డిక్లరేషన్ గురించి కాని అంబేద్కర్ అభయ హస్తం గురించి ఊసెత్త లేదన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిదని చెప్పిన ఆర్థిక మంత్రి నిధులు ఖర్చు చేయని తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చారన్నారు.బడ్జెట్ ఉపన్యాసం ప్రారంభిస్తు పలికిన ప్రజాప్రయోజనాలే ధ్యేయం పారదర్శకత, జబాబదారితనంతో సాగుతున్న ప్రభుత్వమని బొంకినాడని శంకర్ ఎద్దేవ చేశారు. విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామని తమ మ్యానిఫెస్టోలో హామిలను, అధెవిధంగా శాసన మండలిలో ముఖ్యమంత్రి ప్రకనటనకు కట్టుబడి వుండకుండా విద్యకు కేవలం 7.58 శాతం నిధులు కేటాయించడం జవాబుదాతనమా అని ప్రశ్నించారు. ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి, విద్య,వైద్య రంగాలకు కేటాయించిన బడ్జెట్ లను సవరించి పెంచాలని డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి చితపటానికి పాలాభిషేకం



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా పెద్ద శంకరంపేటలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు.. నారా గౌడ్.. దాచ సంగమేశ్వర్.. పెరుమాండ్లు గౌడ్ శ్రీనివాస్.. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాందేడ్ దుర్గయ్య.. రోమాల సాయిలు.. తదితరులు పాల్గొన్నారు.

## భవిత జూనియర్ కళాశాల లో షార్ట్ టర్మ్ ఎంసెట్ కోచింగ్




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : స్థానిక సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో సదాశివపేట పట్టణ పరిసర ప్రాంతాల ఇంటర్మీడియట్ సెకండియర్ సైన్స్ విద్యార్థుల సౌకర్యార్థం క్లోప్రొసిస్ హైదరాబాదు వారి సౌజన్యంతో ఎంసెట్ సాధారణ ఫీజుతో పట్టణంలోని మొదటిసారి ఎంసెట్ షార్ట్ టైం కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజ్ తెలియజేశారు. మార్చ్ 24, 25 తేదీలలో విద్యార్థులందరికీ ఉచిత డెమో తరగతులు నిర్వహిస్తున్నాం అన్నారు. కావున అందరూ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నాం. ఈ సందర్భంగా షార్ట్ టైమ్ కోచింగ్ కి సంబంధించిన కరపత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి, కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపకులు మల్లేశం, నీలోత్పల్ రెడ్డి పాల్గొన్నారు. మిగతా వివరాలకు ఈ క్రింది నెంబర్లకు సాంప్రదించాల్సిందిగా సూచించారు.

## అట్టహాసంగా ప్రారంభమైన వికసిత్ భారత యూత్ పార్లమెంట్ ఫెస్టివల్

సిద్దిపేటమేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసుల,క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ రెండు రోజుల ఉత్సవాలు గురువారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమయ్యాయి.నెహ్రూ యువ కేంద్రం,కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్,నోడల్ ఆఫీసర్ డాక్టర్.సునీత సభాధ్యక్షత వహించగా మల్లన్న సాగర్ డిప్యూటీ ఇంజనీర్ సిహెచ్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో సిద్దిపేట జిల్లాను నోడల్ జిల్లాగా ఎంపిక చేశారు.ఈ జిల్లా పరిధిలోకి, సిద్దిపేట,మేడ్చల్, మల్కాజిగిరి,జనగామ జిల్లాలు వస్తాయి.భారతీయ యూత్ పార్లమెంట్ లో భాగంగా యువత యొక్క అభిప్రాయాన్ని దేశ నిర్మాణంలో ఉపయోగించుకోవాలనే ఉద్దేశం కొద్దీ వీడియో సందేశాన్ని విద్యార్థుల నుంచి ఆహ్వానించారు.ఇలా సిద్దిపేట నోడల్ జిల్లా పరిధిలో దాదాపు ఎనిమిది వందల మంది యువతీ,యువకులు వీడియో అప్లోడింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. 150 మందిని స్క్రీనింగ్ చేసి జిల్లా స్థాయికి ఎంపిక చేశారు.ఎంపిక చేసిన వారిని గురువారం జరిగిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ జిల్లా కార్యక్రమానికి ఆహ్వానించారు. జిల్లాస్థాయిలో జరిగిన ఈ కార్యక్రమానికి వన్ నేషన్,వన్ ఎలక్షన్ అనే అంశంపైన విద్యార్థులు మాట్లాడారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవం గావించారు.వీరి నుండి పది మందిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపిస్తామని కళాశాల ప్రిన్సిపల్ సునీత తెలిపారు.విద్యార్థుల్ని స్క్రీనింగ్ చేయడానికి వివిధ రంగాలలో నిష్ణాతులైన న్యాయ నిర్ణేతలను ఎంపిక చేశామన్నారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువజన కేంద్రం సిద్దిపేట జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి,జిల్లా కోర్డినేటర్ డా.శ్రద్దానందం, పరీక్షల నియంత్రణ అధికారి డా.సుదర్శనం,ఐ క్యూ ఏ.సి కో ఆర్డినేటర్ మధుసూదన్,ఎన్.ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు,సామజిక శాస్త్రాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కలకు పాలాభిషేకం

**- చారిత్రాత్మక నిర్ణయాలలకు కృతజ్ఞతగా పాలాభిషేకం : మండల అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాస్ రావు**



కౌడిపల్లి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వర్గానికి 42% రిజర్వేషన్ అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టడం, అలాగే "రాజీవ్ యువ వికాసం" ద్వారా నిరుద్యోగ యువతకు రూ. 3 లక్షల వరకు రుణ సహాయం అందించే గొప్ప నిర్ణయాలను తీసుకొంది. ఈ చారిత్రాత్మక నిర్ణయాలకు కృతజ్ఞతగా, కౌడిపల్లి మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి మరియు భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం మండల అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ, ఎస్సీ సంఘాల ప్రతినిధులు, యువజన నేతలు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి తమ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ బీసీల హక్కులకు కాంగ్రెస్ వంతైన మద్దతు అసెంబ్లీలో 42% రిజర్వేషన్ ఆమోదించటం బీసీలకు లభించిన చారిత్రాత్మక విజయం. ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టడం ఎస్సీ ముదిరాజ్, మాల, మాదిగ సోదరులకు న్యాయం చేసే సాహసోపేత నిర్ణయం, యువత భవిష్యత్కు బలమైన పునాది "రాజీవ్ యువ వికాసం" కింద నిరుద్యోగ యువతకు రూ. 3 లక్షల వరకు రుణ సహాయం అందించడం, పేదరికాన్ని తొలగించి, కొత్త ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పథకాలు అమలు చేయడం గొప్ప మార్పు తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ హామీలు అమలవుతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాస్ రావు తోపాటు జెనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి , బిసి సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, యువజన నాయకులు, సీఎం రేవంత్ రెడ్డి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# యువతకు ఆదర్శం సాతెల్లిరాజు



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండల గ్రామానికి చెందిన సాతెల్లి రాజు నిరుపేద కుటుంబంచిన్నతనం నుంచి ఎంతో కష్టపడే తత్వం కలిగిన వ్యక్తి ఒకవైపు చదువుకుంటూ మరోవైపు చిన్నచిన్న పనులు చేసుకుంటూ పేపర్ వేస్తూ చదువును కొనసాగించాడు పట్టుదలతో తను అనుకున్న గమ్యానికి చేరుకున్నాడు ప్రతి యువత ఇతన్ని ఆదర్శంగా తీసుకొని పైకి ఎదగాలి ప్రతి ఒక్కరికి ఒక గోల్ పెట్టుకోవాలి పోటీ పరీక్షల్లో పోటీ పడుతూ ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాడు రాజు ఓ వైపు విధులు నిర్వర్తిస్తూనే ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోలేరు. తల్లి అమృత,తండ్రి శేకులు సాతెల్లి రాజు భార్య లక్ష్మీప్రియ ఉద్యోగం ప్రైవేట్ లెక్చరర్ కూతురు అనుజ్ఞ ,తమ్ముడు నరేష్ ఉద్యోగం ప్రైవేట్ సోలార్ ప్యాక్ ప్రభుత్వ విద్యాలయల్లో చదువుకున్నారు. తండ్రి మృతి చెందాక నిరాశ పడకుండా ట్యూషన్లు చెబుతూ పేపర్ వేస్తూ ఎంఎస్సీ (గణితం), ఎంఈడీ, ఎంఏ (సైకాలజీ) చదివారు. 2019లో ఫారెస్ట్ బీట్ అధికారిగా ఎంపికై విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ విధులు నిర్వర్తిస్తూనే మరోవైపు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యారు. గ్రూప్-2 పరీక్షల్లో 10 మార్కులతో ఉద్యోగం సాధించలేకపోయాడు చివరకు సాతెల్లి రాజు బి సి సంక్షేమ శాఖలో హాస్టల్ సంక్షేమ అధికారిగా ఉద్యోగం సాధించారు.

# విషాద యాత్రగా మారిన తీర్థయాత్ర

**- 161 జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం**

**- విజయనగరం జిల్లాకు చెందిన ఇద్దరు మహిళలు మృతి**

పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : తీర్థయాత్రలకు బయలుదేరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విజయనగరం జిల్లా వాసులు మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట శివారులోని కోలపల్లి వద్ద 161వ జాతీయ రహదారి పై ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సును వేగంగా వచ్చిన డీసీఎం ఢీ కొనడంతో విజయనగరం జిల్లాకు చెందిన ఇద్దరు మహిళలు మృతి చెందిన సంఘటన గురువారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. విషయం తెలిసిన వెంటనే పెద్ద శంకరం పేట ఎస్సై శంకర్, ఏఎస్ఐ సునీత, పోలీస్ సిబ్బంది. ఎన్ హెచ్ ఏ ఐ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. పేట ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లాకు చెందిన కోమారం గ్రామానికి చెందిన మహిళ అప్పల నారాయణమ్మ ( 50) అక్కడికక్కడే మృతిచెందగా, జోగిపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పేనబర్తి గ్రామానికి చెందిన సూరప్పమ్మ (62) మృతి చెందారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విజయనగరం జిల్లాకు చెందిన చీపురుపల్లి, పెనుబర్తి, కోమారం,ఆకులపల్లి, గ్రామాలకు చెందిన దాదాపు 40 మంది ఈనెల 13 వ తేదీన ఆంధ్రప్రదేశ్ నుండి బాలాజీ టూర్ అండ్ ట్రావెల్స్ బస్సులో పలు తీర్థయాత్రలకు బయలుదేరి మహారాష్ట్ర, కర్ణాటక, రాష్ట్రాలలో తీర్థయాత్రలు చేస్తూ పలు దేవాలయాలను సందర్శించారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి తుల్జాపూర్ లో అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అక్కడి నుండి శ్రీశైలం కు బయలు దేరారు. ఇందులో భాగంగా హైదరాబాద్ వైపు వెళ్తుండగా మెదక్



జిల్లా పెద్ద శంకరంపేట మండలం కోలపల్లి వద్ద 161వ జాతీయ రహదారిపై కాల కృత్యాలు తీర్చుకోవడం కోసం బస్సును ఒక పక్కకు ఆపారన్నారు. ఈ సమయంలో బస్సుల నుండి పలువురు కిందకు దిగన సమయంలో పిట్లం నుండి సంగారెడ్డి వైపు వెళ్తున్న డీసీఎం ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సును వేగంగా ఢీకొట్టడంతో ట్రావెల్స్ బస్సు కొంత దూరం లోపలికి వెళ్ళింది. డీసీఎం డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో ట్రావెల్స్ బస్సులు ఢీకొనగా ఇద్దరు మహిళలు మృతి చెందడంతో పాటు బస్సులో ఉన్న నలుగురికి గాయాలు అయ్యాయని వివరించారు. బస్సులో ఉన్న పవన్, దేవిక, నారాయణ రావు, లకు గాయాలయ్యాయని వెంటనే జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై శంకర్ వివరించారు. ట్రావెల్స్ బస్సుకు సంబంధించిన రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేట ఎస్ఐ శంకర్ తెలిపారు. అతి వేగంగా వచ్చి ట్రావెల్స్ బస్సును ఢీకొన్న డీసీఎం డ్రైవర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ట్రావెల్స్ బస్సుకు చెందిన రాంబాబు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# నగరంలో డ్రైనేజీ పనులు ప్రారంభం



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని నగరం తాండ గ్రామంలో గురువారం ఎంపీటీసీ నిధులలో భాగంగా డ్రైనేజీ పనులను ప్రారంభించడం జరిగిందని తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ లేనందున 2 లక్షల 44 వేల రూపాయల వ్యయంతో డ్రైనేజీ పనులను ప్రారంభించామన్నారు. అలాగే ప్రాథమిక పాఠశాలకు అదనపు గది కొరకు భూమి పూజ చేపట్టామన్నారు. మండలాన్ని అభివృద్ధి బాటలో పయనించేందుకు కృషి చేస్తున్నయంగ్ డైనమిక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కల్పన,రవి నాయక్,దేవేందర్ నాయక్, శంకర్,విఠల్, దేవేందర్,రాములు,రవి,లక్ష్మి, పిట్లి,మణి, గంగి,బుజ్జి,తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల అందజేత

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఏబీవీపీ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు ఇది చివరి దశ అని విద్యార్థులంతా ఒత్తిడికి గురికాకుండా పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాల,తల్లిదండ్రులకు మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పరీక్ష ప్యాడ్ లకు సహకరించిన చల్మెటి నరేందర్ కు విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహేందర్, ఉపాధ్యాయులు రమేష్,రవీందర్, సుచరిత రాణి,రోజా,నాయకులు సిద్ధరాంరెడ్డి,గెరిగంటి బాబు, అమర్, స్వామి,రితీష్,తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేద కుటుంబానికి పుస్తే మట్టెలు అందించిన రఘువీరా రెడ్డి



కొల్చారం మేజర్ న్యూస్:మెదక్ జిల్లా కొల్చారం మండల వరిగుంతం గ్రామానికి పుస్తే మట్టెలు అందించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి కృషితో వరిగుంతం గ్రామానికి చెందిన తలారి సత్తమ్మ కూతురు ఐశ్వర్య వివాహానికి పుస్తె మెట్టెలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు అరుణ్ గౌడ్ మండల వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గౌడ్ బూత్ అధ్యక్షులు కురువ మానయ్య సందీప్ గౌడ్ సంగమేష్ చింతల సంగమేష్ తదితరులు పాల్గొన్నారు జరిగిందితలారి సత్తమ్మ భర్త సత్యనారాయణ ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగింది నిరుపేద కుటుంబం చాలా సంతోషించారు మంచి మనసున్న రఘువీరా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు వరిగుంతం బిజెపి శాఖ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బీడి కార్మికులకు పెరిగిన కరువు భత్యం అమలు చేయాలి : బీడీ కార్మిక నేత డి. శ్రీనివాస్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : బీడీ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కరువు భత్యం అమలు చేసి కార్మికులను ఆదుకోవాలని బీడీ కార్మిక ఎంప్లాయిస్ సంఘం చాట్ల సిద్దయ్య బీడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు దికొండ శ్రీనివాసులు అన్నారు. గురువారం కరపత్రం విడుదల చేసి మాట్లాడారు.ప్రస్తుత నిత్యవసరవస్తుల ధరల పెరుగుదల దృష్టిలో పెట్టుకుని కరువు బత్యం ఏప్రిల్01 నుండి అమలు చేయాలనిలన్నారు. బీడీ కంపిణీ యాజమాన్యంలు వెంటనే కరువు బాత్యాన్ని పెంచి వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. ప్రతి వెయ్యి బీడీలకు బీడి కార్మికులకు కరువు బత్యం కలుపుకొని రూ. 261-97 ఇవ్వాలని. నెలసారి ఉద్యోగులకు రూ. 312 ఇవ్వాలన్నారు. అంతేకాకుండా బీడీ ప్యాకర్లకు లక్ష బీడీకు అదనంగా లెక్కించి ఇవ్వాలన్నారు. ఏప్రిల్ 1 నుండి అన్ని కంపినిల యాజమాన్యలు అమలు పర్చాలని తెలిపారు.

# పదవ తరగతిలో పది జీపి సాధించాలి: జిల్లా కలెక్టర్.మను చౌదరి

● ప్రతి రోజు దిన పత్రిక లు చదవాలి ● విద్యార్థులే కేంద్రంగా విద్యా బోధన జరగాలి ● కంప్యూటర్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : విద్యార్థులే కేంద్రంగా విద్యా బోధన జరగాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. గురువారం రోజున జిల్లా పరిధిలోని కోహెడ మండలకేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 50 లక్షల రూపాయలతో శనిగరం, కోహెడ, అంతక్కపేట జెడ్పి హై స్కూల్ లలో ల్యాబ్ ను ఏర్పాటు చేసేందుకు సహకరించిన టిఎస్ ఐజీ డైరెక్టర్ అర్చన సురేష్, సేల్స్ ఫోర్సెస్ సంస్థ ప్రతినిధి కిరణ్మై, నిర్మాన్ ఎన్జీఓ ప్రతినిధి మధురీ కనకాల లకు ధన్యవాదములు. విజ్ఞానాన్ని అందించడంలో వార్త పత్రికలు ముందుంటాయని తెలిపారు. ప్రతిరోజూ ఒక తెలుగు లేదా ఇంగ్లిష్ వార్త పతికాను ప్రతిరోజూ కనీసం 15 నిముషాలు చదువాలని అన్నారు.



చెప్పదలుచుకున్నది ఏ భాషలోనైనా కాన్ఫిడెన్స్ గా చెప్పాలని చెప్పారు. చెప్పే దానిని బట్టి వ్యక్తితత్వాన్ని అంచనా వేస్తారని విద్యార్థులకు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో ఎక్కువగా స్టేజ్ మీద మాట్లాడించాలని సూచించారు. విద్యార్థులతో స్టేజ్ మీద మాట్లాడిస్తే వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు కేంద్రంగా విద్యా బోధన జరుగాలని ఉపాధ్యాయులకు సూచించారు. నేటి నుండి ప్రారంభమవుతున్న 10 వ తరగతి పరీక్షల పరీక్షలలో అందరు పాసై 10 జీపి సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు.తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాల




విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ అందించడంతో సహకారం కోరడంతో సేల్స్ ఫోర్సెస్ మరియు నిర్మాన్ ఎన్జీఓ ల సహకారంతో డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, కోహెడ తహసీల్దార్ సురేఖ, ప్లానింగ్ అండ్ ఎంఐఎస్ కో ఆర్డినేటర్ రామస్వామి, ఎంఈఓ పద్మయ్య, పాఠశాల హెచ్ఎం, నిర్మాన్, సేల్స్ ఫోర్సెస్ ఆర్గనైజేషన్స్ ప్రతినిధులు కిరణ్మై, మాధురి, పాఠశాల, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసిన గాలి అనిల్ కుమార్ బీసీలకు 42 శాతం కేటాయించినందుకు ధన్యవాదాలు



పటాన్ చెరు మేజర్ న్యూస్ : రవాణా శాఖ & బీసీ వెల్ఫేర్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి శాలువ కప్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ బీసీ కులగరణ పూర్తి చేసి అసెంబ్లీ లో బిల్లును ఆమోదించడంతో గురువారం రోజు సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాలి అనిల్ కుమార్ ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ తెలంగాణ బీసీ ప్రజల తరపున శాలువ కప్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పకడ్బందీగా కులగణన పూర్తి చేశారు,బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య, ఉద్యోగ,స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి,ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బిల్లును ఆమోదించిన నేపథ్యంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థుల్లో అత్మస్థైర్యం పెంపొందించాలి : జిల్లా కలెక్టర్.మను చౌదరి

-ఓటమి గెలుపుకు నాంది- అనుమానాలను నివృత్తి చేసుకోవాలి
- సమయాన్ని వృదా చేయరాదు - కంప్యూటర్ నాలెడ్జ్ పెంచుకోవాలి





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ భోదనను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు. గురువారం రోజున అక్కన్నపేట మండలం అంతక్కపేట జెడ్పి ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ భోదన కోసం 50 లక్షల రూపాయలతో శనిగరం, కోహెడ, అంతక్కపేట జెడ్పి హై స్కూల్ లలో ల్యాబ్ ను ఏర్పాటు చేసేందుకు సహకరించిన టిఎస్ ఐజీ డైరెక్టర్ అర్చన సురేష్, సేల్స్ ఫోర్సెస్ సంస్థ ప్రతినిధి కిరణ్మై, నిర్మాన్ ఎన్జీఓ ప్రతినిధి మధురీ కనకాల లకు ధన్యవాదములు తెలిపారు. నాణ్యతలో రాజీ పడకుండా నాణ్యతగా నిర్మాన్ సంస్థ ల్యాబ్ లను ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .భయపడకుండా సందేశాలను టీచర్స్ ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. ఓటమి గెలుపుకు నాంది అని ఆత్మస్థైర్యంతో ప్రయత్నిస్తే విజయం స్తాదిస్తారన్నారు. విజ్ఞానాన్ని అందించడంలో వార్త పత్రికలు ముందుంటాయని ప్రతిరోజూ ఒక తెలుగు లేదా ఇంగ్లిష్ వార్త పతికాను ప్రతిరోజూ కనీసం 15 నిముషాలు చదువాలని తెలిపారు. చెప్పదలుచుకున్నది ఏ భాషలోనైనా కాన్ఫిడెన్స్ గా చెప్పాలని అన్నారు.చెప్పే దానిని బట్టి వ్యక్తితత్వాన్ని అంచనా వేస్తారని విద్యార్థులకు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో ఎక్కువగా స్టేజ్ మీద మాట్లాడించాలని అన్నారు. విద్యార్థులతో స్టేజ్ మీద మాట్లాడిస్తే వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు కేంద్రంగా విద్యా బోధన జరుగాలని ఉపాధ్యాయులకు సూచించారు. 10 వ తరగతి పరీక్షల పరీక్షలలో అందరు పాసై 10 జీపి సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తాను యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ఎగ్జామ్స్ కు ఏవిదంగా ప్రిపేర్ ఐంది విద్యార్థులకు వివరించి వారిని మోటివేట్ చేశారు.తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ అందించడంతో సహకారం కోరడంతో సేల్స్ ఫోర్సెస్ మరియు నిర్మాన్ ఎన్జీఓ ల సహకారంతో డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.దఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, అక్కన్నపేట తహసీల్దార్, ప్లానింగ్ అండ్ ఎంఐఎస్ కో ఆర్డినేటర్ రామస్వామి, ఎంఈఓ గుగులోత్ రంగనాయక్, పాఠశాల హెచ్ఎం, నిర్మాన్, సేల్స్ ఫోర్సెస్ ఆర్గనైజేషన్స్ ప్రతినిధులు కిరణ్మై, మాధురి, పాఠశాల, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా రక్షణ చర్యలు

✦ జిల్లాలో 200 వాలంటీర్లకు శిక్షణ : ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: జిల్లాలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా రక్షణ చర్యలో భాగంగా విపత్తు, సంసిద్ధత అనే అంశాలపై ఆపదమిత్ర వాలంటీర్లు అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.జిల్లాలో 200 వాలంటీర్లకు శిక్షణ.గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో గల టీఎన్జీవోస్ భవనం నందు యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో క్రీడల నిర్వహణాధికారి వై దామోదర్ రెడ్డి,, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, మెప్మా పిడి ఇందిరా జడ్పీ సీఈఓ ఎల్లయ్య , తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ఆప్దా మిత్ర వాలంటీర్లు కు శిక్షణ కార్యక్రమం కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం విపత్తు ప్రమాద తగ్గింపు విపత్తు నిర్వహణ వ్యవస్థ'పై దృష్టి పెట్టడం, విద్యా సామర్థ్యాన్ని బలోపేతం చేయడం , సాంకేతిక పురోగతిని ఉపయోగించడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు .ఈ శిక్షణలో భాగంగా ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు అనగా వరదలు, భూకంపాలు, సునామీలు మరియు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా ఎదురుకోవాలి మరియు వాటి నుండి ప్రజల ప్రాణాలను మరియు వారి యొక్క ఆస్తులను ఎలా కాపాడాలి అనే వాటి పైన శిక్షణను ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.మన జిల్లాలో ఎక్కువ ఉరుములు విపత్తు గతంలో సంభవించిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని స్థానిక వాలంటీర్లు ప్రజలను రక్షించేందుకు మానవతా జోక్యంలో శిక్షణ ఇవ్వాలని అన్నారు. శిక్షణ సమయంలో, కమ్యూనిటీ వాలంటీర్లకు విపత్తు నిర్వహణ, ప్రాథమిక శోధన & రక్షణ, అగ్ని భద్రతా చర్యలు, పాము కాటు, ఉరుములు &మెరుపులు మరియు వరద రక్షణ యొక్క ప్రాథమిక అంశాలను నేర్పిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో వాలంటీర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : నేటి నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థుల కోసం పూర్తి ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాధికారి వెంకటేశం గురువారం తెలిపారు.. పెద్ద శంకరంపేట లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 195 మంది విద్యార్థులు... జిల్లా పరిషత్ బాలికల ఉ న్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు.. మొత్తం కలిసి 395 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన వివరించారు.. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.

# డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన : జిల్లా కలెక్టర్.మను చౌదరి


◆ మెరుగైన బోధన జరగాలి ◆ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ◆ సాధించేందుకు కృషి చేయాలి ◆ నాలెడ్జ్ పెంచుకోవాలి ◆ 10 జిపి సాధించాలి




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని కోహెడ మండలంలోని శనిగరం జెడ్పి ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి గురువారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఆయన మాట్లాడుతూ 6 నెలల క్రితం ఈ స్కూల్ కి వచ్చినప్పుడు టిఎస్ ఐజి డైరెక్టర్ తో మాట్లాడి సేల్స్ ఫోర్సెస్ సంస్థ మరియు నిర్మాన్ ఎన్జిఓ సంస్థ సహకారంతో 20 లక్షల







రూపాయలు ఖర్చు చేసి కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన క్యాంప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యార్థులు అధికంగా లబ్ధి పొందేలా బోధన జరగాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు సదవకాషాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, ఇబ్బందులను పక్కన పెట్టి పెద్ద పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకొని దాన్ని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.అర్థం కానపుడు ఖచ్చితంగా టీచర్స్ కు ప్రశ్నలు వేసి తెలుసుకోవాలన్నారు. పరీక్షలలో మార్కులు ముఖ్యం కాదు సబ్జెక్ట్ ను సంపూర్ణంగ అర్థం చేసుకోని నాలాడ్జ్ పెంచుకోవాలన్నారు. కష్టపడడంతోనే ఉన్నత స్థానానికి వచ్చామని తెలిపారు. నేటి నుండి 10 వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న ,ఈ పరీక్షలలో అందరు పాసై 10 జీపి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, కోహెడ తహసీల్దార్ సురేఖ, ప్లానింగ్ అండ్ ఎంఐఎస్ కో ఆర్డినేటర్ రామస్వామి, ఎంఈఓ పద్మయ్య, పాఠశాల హెచ్ఎం సరళ, తెలంగాణా సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్, నిర్మాన్, సేల్స్ ఫోర్సెస్ ఆర్గనైజేషన్స్ ప్రతినిధులు కిరణ్మై, మాధురి, పాఠశాల, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల నియంత్రణకు పక్కా కార్యాచరణతో పకడ్బందీ చర్యలు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

✦ గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ✦ డ్రగ్స్ నియంత్రణకు అవగాహన కార్యక్రమాలతో పాటు విస్తృత తనిఖీల నిర్వహణ ప్రతి 3 నెలలకు ఒకసారి మాధక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం ✦ మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్.





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....జిల్లాలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం చేస్తూ, నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలు సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని, యువత డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.మాదక ద్రవ్యాల నియంత్రణ తీసుకోవాల్సిన చర్యల పై ప్రతి 3 నెలలకు ఒకసారి జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూలి మన జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని తెలిపారు. గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ కేంద్రాల ఏర్పాటు

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: మెదక్ జిల్లాలో మోడల్ కామన్ సర్వీస్ సెంటర్స్ ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్. తెలిపారు.గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో . కామన్ సర్వీస్ సెంటర్స్ ప్రాజెక్ట్ బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాల జారీచేశారు జిల్లాలో మారుమూల గ్రామాల్లో డిజిటల్ సేవలతో పాటు బ్యాంకింగ్ ఆధార్ సేవలను అనుసందనిస్తు 100 నిరుద్యోగులకు,రాజీవ్ యువ వికాసం పథకం,మరియు ఇతర ప్రభుత్వ సబ్సిడీ పదకాల కింద 60-80% సబ్సిడీతో ఉపాధి అవాకాశం కల్పించడంతో పాటు మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహిళ సంఘాల్లో ఆర్థికంగా చేయుటనిస్తూ ఉపాధి కల్పించే లక్ష్యంతో మహిళ శక్తి క్రింద యూనిట్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు.. ఈ ప్రాజెక్ట్ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలతో పాటుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు డిజిటల్ సేవలను అందుబాటులోకి తేవడానికి ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ బేతోజు హరికృష్ణ కుమార్ ,జిల్లా మేనేజర్ అముదాల రాజు మరియు అదికారులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షా కేంద్రాల ఏర్పాట్ల పరిశీలన

- ఎన్ శంకర్, సదాశివపేట మండల విద్యాధికారి



సదాశివపేట మండలంలో రేపటి నుండి జరగబోయే 10వ తరగతి వార్షిక పరీక్ష ఏర్పాట్లు పరిశీలన భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందికంది పరీక్షా కేంద్రాన్ని పరిశీలించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. మండలంలో మొత్తం 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందికంది ఆత్మకూర్, సదాశివపేట పట్టణంలో రవీంద్ర మోడల్ ఉన్నత పాఠశాల, సెయింట్ మేరీ, ఆక్స్ ఫర్డ్, సెయింట్ ఆంథోని మరియు సెయింట్ ఆన్స్ పరీక్షా కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, 7 పరీక్షా కేంద్రాలలో బాలురు 573, బాలికలు 62, మొత్తం 1194 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయబోతున్నారని, ప్రతి పరీక్షా కేంద్రం నిర్వహణ కొరకు సి.ఎస్.డి.వో.సీ.సీ మరియు ఇన్విజిలేటర్ లను కేటాయించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## పేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి నిరంతర కృషి

:నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి నిరంతర కృషి చేయనున్నట్లు నారాయ-ణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. గురువారం పెద్ద శంకరంపేటలోని పి హెచ్ సి లో హైదరాబాద్ కు చెందిన నీలకంటి దుర్గాప్రసాద్.. వారి మిత్ర బృందం తోపాటు పేటకు చెందిన బుగుడాల సాయిలు లు పేట ఆసుపత్రికి అందించిన వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.. ఈ సందర్భంగా తన సొంత ఖర్చులతో ఎమ్మెల్యే సంజీవరెడ్డి సైతం 55 వేల రూపాయలతో కూడిన వార్మర్ మిషన్ ను అందజేశారు.. దీనికి తోడు పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ దాదాపు 30 వేల రూపాయలు గల ఇన్వర్టర్ ను పి హెచ్ సి కి అందజేశారు.. ఆసుపత్రి అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సర్ఫోద్దిన్.. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధు.. నాయకులు మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ. దానం పల్లి నారాయణ గౌడ్.. ఆర్ ఎన్ సంతోష్ కుమార్.. దాచ సంగమేశ్వర్.. పెరుమాండ్లు గౌడ్.. ఆసుపత్రి సిబ్బంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ నిధులను రద్దు చేసిన రేవంత్ రెడ్డి: రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు దేవి రవీందర్



కుకునూరువల్లి, మేజర్ న్యూస్: కుకునూర్ పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు దేవి రవీందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం లో అధికారాన్ని అనుభవించి నాకొంతమంది నాయకులు ఈరోజు కెసిఆర్ గారిని విమర్శించడం అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉంది గజ్వేల్ నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసినటువంటి ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది బిఆర్ఎస్ అధికారంలో ఉండగా కేసీఆర్ గారు గజ్వేల్ కు మంజూరు చేసిన 180 కోట్ల రూపాయల పనులను రద్దు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిజం కాదా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నియోజకవర్గానికి ఒక రూపాయి తీసుకువచ్చిన దాఖలాలు లేవు కానీ కెసిఆర్ ను విమర్శిస్తారా కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో ఉంది కాంగ్రెస్ ఈ రెండు పార్టీలో నియోజకవర్గంలో కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలేక కెసిఆర్ గారి పై విమర్శలు చేస్తూ పత్రికలలో మీడియాలో ఉండడం కోసం తప్ప మీరు నియోజకవర్గానికి చేసింది ఏంటి తాగునీటికి సాగునీటికి నీళ్లు లేక ప్రజలు అల్లాడుతుంటే పట్టించుకోని కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాల నాయకుల మాటలు కోటలు దాటుతాయి పని గడప దాటడం లేదు కెసిఆర్ గారిని విమర్శించే స్థాయి మీది కాదు మీరెన్ని వేషాలు వేసిన గజ్జల నియోజకవర్గం ప్రజలు కేసీఆర్ గారిని కెసిఆర్ గారు చేసిన అభివృద్ధి పనులను మర్చిపోరు.నియోజకవర్గ అభివృద్ధి కోసం మీకు దమ్ముంటే కాంగ్రెస్ బిజెపి నాయకులు రేవంత్ రెడ్డి మోడీ దగ్గరికి వెళ్లి నిధులు 0తీసుకురావాలని అన్నారు.

# కాంగ్రెస్ హయాంలో...గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

**- సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి ప్రాధాన్యత**

**- మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి**



గజ్వేల్ మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డితో కలసి శ్రీగిరిపల్లిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ నిధులను మంజూరు చేస్తూండగా, సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి రూ 5 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుండగా, ఇప్పటికే వివిధ శాఖలకు చెందిన పనుల ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించినట్లు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కెసిఆర్ ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాలు పొందుతున్నప్పటికీ ఇక్కడి ప్రజలను పట్టించుకోకపోవడం దురదృష్టకరమని నిలదీశారు. ఆయన హయాంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి ఫాంహౌజ్ వీడాల్సిన అవసరం ఉందని, పెండింగ్ పనులను ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తెస్తే నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని తెలిపారు. మూడుసార్లు గెలిపించిన ఇక్కడి ప్రజల బాగోగులు దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ బయటకు వచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నేతలు కుమార్, చిమ్మి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, సురేష్, డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

**- ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావు క్లీన్ చిట్ ఇచ్చిన హైకోర్టు -గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**



గజ్వేల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా బనాయించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు క్లీన్ చిట్ ఇచ్చి హైకోర్టు కేసు కొట్టి వేయడం ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. నిరంతరం ప్రజాసేవలో ఉండి అటు తెలంగాణ ఉద్యమంలో ఇటు అధికారంలో ప్రజల సంక్షేమం కోసం పనిచేసిన హరీష్ రావు గారి మీద కేసులు పెట్టి నియంత్రించాలనుకోవడం ప్రభుత్వం యొక్క మూర త్వమే అని ఈ తీర్పుతో తేటతెల్లమైందన్నారు. 15 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మీద ప్రజల పక్షాన ఉండి అలుపెరుగని పోరాటం నిర్వహిస్తున్న హరీష్ రావు గారి గొంతు నొక్కడానికి ఈ అక్రమ కేసులు బనాయించారని కేసులో ఎటువంటి పస లేకపోవడం వల్లనే కేవలం రాజకీయ దురుద్దేశంతోనే కేసు పెట్టారని గ్రహించిన హైకోర్టు ఈ కేసును కొట్టివేయడం ప్రజాస్వామ్యం మీద నమ్మకాన్ని కలిగించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అన్నవి గాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి వాటినుండి ప్రజల దృష్టి మరల్చడానికి ప్రతిపక్ష నాయకుల మీద కక్ష సాధింపు చర్యలు చేపట్టి అక్రమ కేసుల్ని బనాయించే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేసే నాయకులు కేసులకు భయపడరని న్యాయస్థానాల ముందు తమ బలమైన వాదనను వినిపించి తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోగలరని ఈ కేసు ద్వారా నిరూపితమైందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి చట్టం మీద అవగాహన లేకుండా కేవలం హరీష్ రావు గారి మీద కక్ష సాధింపులో భాగంగా ఈ కేసులో అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తే దానిని హైకోర్టు అడ్డుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీల మీద దృష్టి పెట్టి వాటిని అమలు చేయాలని లేని పక్షంలో ప్రజల పక్షాన ఎంతటి పోరాటానికైనా తాము సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్పొరేటర్ పుష్ప నగేష్

రామచంద్రపురం మేజర్ న్యూస్ : కుల గణన పూర్తి చేసి,బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి,విద్య,ఉద్యోగ,స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్ర శాసన సభలో బిల్లును ఆమోదించిన నేపథ్యంలో రామచంద్రాపురం డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీ లో జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందితో,మల్లికార్జున నగర్,మయూరి నగర్ కాలనీ వాసులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .ఎన్నడు లేనివిధంగా ఏ ప్రభుత్వం బలహీన వర్గాల చెయ్యను దేశ చరిత్రలో మొదటి సారి బలహీన వర్గాల లెక్కలు తేల్చాం హక్కులకు చట్టబద్ధత సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుంది అని కార్పొరేటర్ తెలిపారు.





# మార్చి 31 లోపు పన్నులను పూర్తిగా వసూలు చేయాలని ఆదేశించిన

**: దుబ్బాక పురపాలక కమిషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : దుబ్బాక మున్సిపాలిటీ పరిధి లో ఉన్న దుంపలపల్లి వార్డులో గురువారం కమీషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కడి ప్రజల సమస్యలను తెలుసుకొన్నారు. వాటర్ ట్యాంక్ లను పరిశీలించారు. పాడైన బోర్ లను తిరిగి వాడకంలోకి తీసుకు రావాలని సిబ్బందిని ఆదేశించారు. ఆస్తిపన్ను వసూలు విషయంలో మార్చి 31 లోపు పూర్తి వసూలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రెవెన్యూ మేళా కార్యాలయం యందు రంభించబడినదన్నారు. పట్టణ ప్రజలు మీయొక్క ఆస్తిపన్ను విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్నా కార్యాలయ పని వేళలో నివృత్తి చేసుకోగలరని తెలియజేయజేశారు.

# మల్లెపల్లి లో ఉచిత వైద్య శిబిరం



కొండాపూర్ మేజర్ న్యూస్: మల్లేపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి తరుపున వైద్య శిబిరం ఏర్పాటు చేశారు .ఈ శిబిరం లో గ్రామప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు ఇచ్చారు. సలహాలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్లు సుకీర్తన, ఏ ఆన్ ఎమ్ సుమతి సూపర్ వైజర్ దీవన, ఆశ వర్కర్స్, జిల్లా ఆసుపత్రి డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ సురేష్ బాబు, కొండాపూర్ హెల్త్ ఆఫీసర్ లక్ష్మణ్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ అనుదీప్, సంపూర్ణ సురక్ష మేనేజర్, మరియు ఓ ఆర్ డబ్ల్యు యెస్, టి ఏ స్టాఫ్ గ్రామపంచాయతీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి కటకం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు పరీక్ష సామాగ్రి బహూకరణ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మద్దూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షులు మేక మల్లేశం పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు నేటి నుండి జరిగే పదవ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ స్వప్న, కాంగ్రెస్ పార్టీ జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిష్ట స్వామి, రాష్ట్ర జాయింట్ కన్వీనర్ మిద్దెపాక సిద్దులు, జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మండల నాయకులు బూరుగు రాజు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప కార్యాలయంలో గురువారం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని, వివిధ మండలాలకు సంబంధించిన పలు గ్రామాల లోని సీఎంఆర్ఎఫ్ మొత్తం చెక్కులు 155 మరియు కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ మొత్తం చెక్కులు 173 మంది లబ్ధిదారులకు అందజేసిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ మా ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్క పేదవానికి ప్రతి ఒక్క సంక్షేమ పథకం అందివ్వడంమే మా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం, మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో బీసీ కులగననా మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మా ప్రభుత్వం ఆమోదించడం జరిగింది, భారతదేశంలోనే ఏ రాష్ట్రం మరియు ఏ ప్రభుత్వం చేయని ఒక ప్రతిష్టాత్మకమైన నిర్ణయం తీసుకొని బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో బీసీ కులగననా మరియు ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదించడం జరిగింది ఇండ్లు లేని ప్రతి పేదవాడికి మరియు స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలతో మా ప్రభుత్వం ఇళ్లను ఇవ్వడం జరుగుతుందనీ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు, అలాగే యువ వికాసం పథకం ద్వారా ప్రతి ఒక్క పేద విద్యార్థులకు నాలుగు లక్షల రూపాయలతో కూడిన డబ్బులను బ్యాంకుల ద్వారా కొంత మొత్తం రాయితీతో నిరుద్యోగులకు ప్రభుత్వం ద్వారా ఇవ్వడం జరుగుతుంది, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన వారు చేసిన అప్పుల వలన కొన్ని పథకాలకు ఇబ్బంది కలుగుతుంది కానీ మా



ప్రభుత్వం ఏదో విధంగా వారు చేసిన అప్పులను తీర్చుకుంటూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు, రాబోయే రోజులలో కూడా మరిన్ని సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించి మా ఈ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు,ఈ కార్యక్రమంలో వారి వెంట తదితర మండల ప్రజా ప్రతినిధులు అధికారులు మరియు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు
# సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఐసీసీ సమావేశమందిరం లో నిర్వహించిన రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ,వివిధ శాఖల అధికారులతో కలసి పాల్గొని రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ ధరించేవిధంగా చర్యలు చేపట్టాలని ఆర్ టి ఓ ,పోలీస్ అధికారులను ఆదేశించారు . ఆకస్మికవాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు . ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలను గుర్తించాలన్నారు. కొత్త బ్లాక్ స్పాట్లను గుర్తించి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు ఈ బ్లాక్ స్పాట్ల జాబితాను అందించాలని అన్నారు. నేషనల్ హైవేల కిరువేపులా చెత్త వేసేవారిపై చర్యలుతీసుకోవాలని అన్నారు . హైవేల పక్కన ఉన్న మద్యం దుకాణాలు, ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ఎక్సైజ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ఆర్ అండ్ బీ శాఖ నుండి అసిస్టెంట్ ఇంజినీర్ (ఏ, ఈ), పోలీసు శాఖ నుండి ఒక అధికారి కలసి ఒక సమన్వయ బృందంగా పనిచేయాలన్నారు. ప్రధాన జాతీయ రహదారి జిల్లాలో ఉన్నందున నిర్మాణంలో ఏవైనా లోపాలు ఉన్న సరిచేయాలని, ప్రమాదాల ప్రాంతాలలో వెంటనే అందుబాటులో ఉండేలా అంబులెన్సులు, పెట్రోలింగ్ వాహనాలు, జేసీబీ, క్రేన్లు ఉండాలని సూచించారు. స్పీడ్ గన్ తనిఖీలు క్రమం తప్పకుండా రొటీన్ పద్ధతిలో కాకుండా ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలని అన్నారు. ముఖ్యంగా



ప్రమాదాలకు ఆస్కారం ఉన్న మూలమలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, నిర్మాణ లోపాలను పరిష్కరించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ప్రమాద ప్రాంతాలలో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులు వాహనాల లోడ్ ఫిట్నెస్ను పర్యవేక్షించాలని సూచించారు. ఆర్టీసీ డ్రైవర్లు, ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లు రోడ్డు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.పోలీస్, ఆర్ %డ% బీ, రోడ్ ట్రాన్స్పోర్ట్, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల వంటి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్పీ పరితోష్ పంకజ్ , అదనపుకలెక్టర్ మాధురి , అదనపు ఎస్పీ సంజీవరావు , జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి , జిల్లా రవాణా అధికారిని అనిత, ఆర్టీఓలు , ఆర్ %డ%బి అధికారులు , పోలీస్, రవాణా, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల సంస్థ, ఆర్టీసీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ,మునిసిపల్ అధికారులు , తదితరులు,పాల్గొన్నారు.

# వ్యర్థా జలాలు వదిలే కాలువలను పరిశీలించిన పిసిబి అధికారి రవీందర్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పారిశ్రామిక వాడలో గత నెల రోజుల క్రితం రసాయన వ్యర్థా జలాలు పరిశ్రమలు వదులుతున్న ఘటనకు సంబంధించిన స్థానికుల ఫిర్యాదు మేరకు పిసిబి యంత్రాంగం స్పందించింది. గురువారం పిసిబి ఏఈ కుమార్ పాఠక్ ఆదేశాల మేరకు పిసిబి ఏ ఈ ఎస్ అధికారులు రవీందర్ వ్యర్థా జలాలు వదులుతున్న కాలువలను, పరిశ్రమ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ మేరకు పిసిబి అధికారి ఈ ఈ కుమార్ పాటక్ మాట్లాడుతూ... ప్రజ జీవనానికి ఇబ్బంది కలిగించే విధంగా ఇలాంటి చర్యలకు పాల్పడితే సదరు పరిశ్రమలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పక్కనున్న పలు పరిశ్రమలు కూడా తనిఖీ చేయడం జరిగిందని, వ్యర్థా జలాల శాంపిల్స్ సేకరించామని తెలిపారు. నిర్మానుష్య, బహిరంగ ప్రదేశాల్లో పరిశ్రమల వ్యర్థా జలాలు, ఘన వ్యర్థాలు కాల్చివేయడం సరైంది కాదని హెచ్చరించారు.ఘటనపై ఉన్నతాధికారులకు నివేదించి తగువిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్ టి యుసి జిల్లా ఉపాధ్యక్షులు పి.లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజ్ గోపాల్, పాండు, సోయల్, స్థానికులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు,
## పరీక్ష ప్యాడ్లు ,పెన్నులు, అందజేత



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్: మండలంలోని దేవనూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు, శ్రీ పద్మావతి హాస్పిటల్ వట్టిపల్లి, వారి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేసినారు . హెడ్మాస్టర్, అధ్యాపకులు మాట్లాడుతూ, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ,భయం లేకుండా, నిర్మలమైన మనసుతో, పరీక్షలు రాయాలన్నారు. పాఠశాలకు, తల్లిదండ్రులకు ,మంచి పేరు తేవాలన్నారు. పెద్ద చదువులు చదివి ,సమాజానికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్, అధ్యాపకులు ,హాస్పిటల్ యాజమాన్యం ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం,
## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు, పాలభిషేకం



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్: మండల కేంద్రమైన వట్టిపల్లి కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా, సీఎం ,రేవంత్ రెడ్డికి, మరియు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి ,దామోదర రాజనరసింహకు ,మంత్రి పొన్నంప్రభాకరుకు ,మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించినారు .దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న ఎస్సీ వర్గీకరణకు, కంకణం కట్టుకొని, పోరాడి సాధించిన మంత్రి, దామోదర రాజనర్సింహకు, ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు .బిల్లు ఆమోదానికి సహకరించిన అన్ని పక్షాల శాసనమండలి ,శాసనసభ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపినారు. ఈయొక్క కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బీసీ బిల్లులు ఆమోదం చరిత్రత్మకం
**- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణం పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ అమలు మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు కాంగ్రెస్ పార్టీ అధినాయకులు రాహుల్ గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ వలన ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని మరియు వారికి ఉద్యోగం పట్ల మరియు విద్య, రాజకీయ రంగాలలో వారికి ఈ రిజర్వేషన్ ఎంత ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు, ఎస్సీ వర్గీకరణ ద్వార కూడా అనేకమంది యువకులకు మరియు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు, భారతదేశం మొత్తంలో ఏ రాష్ట్రం మరియు ఏ ప్రభుత్వం చేయని ఒక గొప్ప చరిత్రలో నిలిచిపోయే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలపడం జరిగిందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట బిసి సెల్ నాయకులు ఎస్సీ సెల్ నాయకులు మహిళా నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షాని కలిసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి



రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ని ఉమ్మడి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, వారి సతీమణి సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు సి.గోదావరి అంజిరెడ్డితో కలిసి కలుసుకున్నారు. గడిచిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంజిరెడ్డి ఎమ్మెల్సీగా విజయం సాధించడంతో గురువారం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ని ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అమిత్ షా ని, అంజిరెడ్డి దంపతులు పూల బొకే అందజేసి, శాలువాతో సన్మానించారు. కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ లతో కలిసి ఎమ్మెల్సీ అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిలు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు డీకే అరుణ, అరవింద్ ధర్మపురి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎం.రఘునందన్ రావు, గోడం నగేష్, ఎమ్మెల్సీ మాల్కా కొమురయ్య, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించినందుకు మండలంలోని సిరూర్ గ్రామంలో గురువారం నాడు సీఎం రేవంత్ రెడ్డి గారికి మరియు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి పాలభిషేకం చేయడం జరిగింది మరియు కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యుత్ మాజీ బాసిత్ పటేల్,సిరూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖాజా పటేల్,అంబన్న,ఖదీర్, సంజీవులు, రమేష్, శాంతన్న, రఫి, షబ్బీర్, శేఖర్, మల్లన్న, కలీం పటేల్, షాకీర్, అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమీషనర్. అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: పదవ తరగతి పరీక్షల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలనీ పోలీసు కమిషనర్ అనురాధ తెలిపారు.గురువారం రోజున హుస్నాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో కమీషనర్ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలనీ అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ విధులు నిర్వహించాలనీ తెలిపారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. 2023, 2024 సంవత్సరంలో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాలుల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. రాత్రి సమయాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహించాలనీ తెలిపారు.డయల్ 100 కాల్ రావాలి వెంటనే రెస్పాండ్ అయి స్వార్థమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దన్నారు. నాన్ బేలబుల్ వారెంట్ సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల గురించి రోడ్ సేఫ్టీ కమిటీ, సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫోన్లు పోయినట్టు నమోదైన ఫిర్యాదులలో వెంటనే ఫోన్లు రికవరీ చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించాలన్నారు., యంఒ అపెండర్స్, సస్పెక్టు, కేడీలు, డీసీలు, రౌడీలు, పై నిఘా ఉంచి వారి యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ వన్, పార్ట్ టూ, రిమాండ్ డైరీ, చార్జిషీట్ సీసీ



నెంబర్ డాటా ను ఏరోజు కారోజు ఎంట్రీ చేయాలన్నారు. ప్రతి అధికారి విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసిపి సతీష్, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, చేర్యాల సిఐ శ్రీను, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఏఓ యాదమ్మ, సూపరిండెంట్ మమ్మద్ ఫయాజుద్దీన్, హుస్నాబాద్ డివిజన్ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన మాజీ ఉప సర్పంచ్ రాజు జన్మదిన వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రాయికోడ్ చౌరస్తా లో బుధవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని నాగ్వార్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ రాజు గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి తినిపించి శాలువతో సన్మానించి పలువురు నాయకులు అభిమానులు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా జీవించాలని పలువురు నాయకులు అభిమానులు ఆశీర్వదించారు, ఈ యొక్క కార్యక్రమంలో, అందోల్ నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షుడు నాగభూషణం, మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ, నాయకులు లక్ష్మణ్, గౌడ్, సంజీవరెడ్డి, సంజీవులు, కృష్ణ, మనీల్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కంది ఆర్టీవో ఆఫీసులో అవినీతి రాజ్యం – ఫైల్కు రేటు ఫిక్స్!

**“ప్రభుత్వ కార్యాలయమే కమర్షియల్ హబ్. “ కస్టమర్ నుండి నేరుగా డబ్బులు వసూలు**

కంది సూర్య మేజర్ న్యూస్....ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించాల్సిన ఆర్టీవో కార్యాలయాలు ఇప్పుడు అవినీతికి అడ్డాగా మారుతున్నాయి. ముఖ్యంగా, కంది ఆర్టీవో కార్యాలయం కేవలం ఏజెంట్ల ఆధిపత్యానికి లోనై ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తోంది. అధికారికంగా ప్రభుత్వం నిర్దేశించిన విధానాలను పూర్తిగా పక్కనబెట్టి, ఫైల్ కదిలించాలంటే ఖచ్చితమైన రేట్లు నిర్ణయించేశారు.

**జర్నలిస్టులకు కూడా ప్రశ్నల వేదన!** ఇటీవల, ఒక జర్నలిస్టు తన పనిమీద ఆర్టీవో కార్యాలయాన్ని సందర్శించగా, అక్కడ ఎదురైన పరిస్థితి దారుణంగా ఉంది. అధికారులు కేవలం పనులపై స్పందించక, జర్నలిస్టును ప్రశ్నించడం ప్రారంభించారు.

**“మీరు ఏం చేస్తారు?””మీకు ఏం బిజినెస్లు ఉన్నాయి?”** “జర్నలిస్టుగా ఎందుకు పనిచేస్తారు? హాయిగా వ్యాపారం చేసుకోవచ్చుగా!”అంటే, నిజాన్ని వెలికితీసే ప్రయత్నం చేస్తే.. సూటిగా ప్రశ్నలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. ఇక, సామాన్య ప్రజల పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని అర్థం చేసుకోవచ్చు.

**అవినీతి ఏజెంట్ల చేతిలో ప్రజలు బందీ** కంది ఆర్టీవో కార్యాలయంలో ఏ పని అయినా ఏజెంట్ల ద్వారానే జరగాల్సిందే. నేరుగా ప్రజలు ఆఫీసుకు వెళ్లి పని చేయించుకోవాలంటే గంటల తరబడి కూర్చోవాల్సి వస్తుంది. చివరికి విసుగు చెంది ఏజెంట్లను ఆశ్రయించాల్సిందే.

**స్థానికుల కథనం ప్రకారం,** “ఏజెంట్లను సంప్రదించకపోతే ఫైల్ ముందుకు కదలదు.” “నేరుగా వెళ్లి పని చేయించుకోవాలంటే పనులు ఆలస్యం అవుతాయి లేదా పూర్తిగా నిరాకరించబడతాయి.” “చిన్న చిన్న పనులకే భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారు.” జిల్లా అధికారులపై కమీషనర్ హెచ్చరికలు జారీ చేసిన కానీ అవినీతి కొనసాగుతూనే..ఇటీవల, ప్రభుత్వ రవాణా శాఖ కమిషనర్ నుంచి రాష్ట్రంలోని అన్ని ఆర్టీవో కార్యాలయాలకు



ఆర్టీవో కార్యాలయాన్ని సమర్థంగా నడిపేలా చూడాలి.ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవలందించాల్సిన కేంద్రాలా? లేక అవినీతి కూపాలా? %-% ఈ ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది!

“ప్రజల సమస్యలను అధికారులు పట్టించుకోకపోతే, ఈ అవినీతి రాజ్యాన్ని ఎవరు కట్టడి చేయాలి?”

హెచ్చరికలు వెళ్లాయి. ముఖ్యంగా, ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్సులను పోస్టులో పంపడంలో విఫలం అయ్యారని ఆర్టీవోలకు నోటీసులు జారీ అయ్యాయి. కానీ, కంది ఆర్టీవో కార్యాలయంలో అవినీతి మాత్రం ఆగడం లేదు.”ప్రజలు నేరుగా వెళ్లి పని చేయించుకోవాలంటే ఎందుకు ఆలస్యం?”

“పోస్ట్ ద్వారా డాక్యుమెంట్లు అందకపోవడానికి కారణం ఏమిటి?””ఏజెంట్ల ప్రభావం అధికారులకు తెలియదా?”

ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు అధికారులు మాత్రం ముందుకు రావడం లేదు.

ప్రజల డిమాండ్ –తక్షణ చర్యలు తీసుకోవాలి!

ఈ అవినీతి వ్యవహారంపై ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలి.ఏజెంట్ల ద్వారా పనులు జరగకుండా చర్యలు తీసుకోవాలి.అవినీతి నిరోధక శాఖ ద్వారా విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజలకు సేవలు అందేలా

